www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 139 హైదరాబాద్ గురువారం 07-08-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు

**సిద్దిపేట పవర్:**

సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, మాట్లాడుతూ* కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశాను సారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశ పూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.



## బీసీల కోసం కాదు..

### ముస్లింల కోసమే కాంగ్రెస్ ధర్నా!

- న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా
- ముస్లింల కోసమే కాంగ్రెస్ ధర్నా అంటున్న బండి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం

2

## మహిళా ఎమ్మెల్యే అవమానం సిగ్గుచేటు..

- వంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి
- మహిళా ఎమ్మెల్యే అవమానం సిగ్గుచేటు
- రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- మంత్రి సమక్షంలోనే అవమానం, పోలీసుల సహకారం
- రేషన్ కార్డుల వైఫల్యాన్ని ఎత్తిచూపినందుకే సబితా టార్గెట్
- గూండా దాడులు మమ్మల్ని భయపెట్టవు : హరీశ్ రావు

2





## కేసీఆర్ చెప్పిన-ట్టుగానే జాగృతి ముందు కెళ్లింది: కవిత

- బీసీల కోసం జాగృతి తరపున అనేక పోరాటాలు నిర్వహించ బోతున్నామన్న కవిత
- బీసీలను కాంగ్రెస్, బీజేపీ మోసం చేస్తున్నాయని మండిపాటు
- అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్

2

## కమిషన్లు కోర్టులు కావు..

- 665 పేజీల నివేదికను 60 పేజీలకు కుదించిన కాంగ్రెస్
- సంస్థల సమగ్రతపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కి లేదు :నిరంజన్ రెడ్డి

2





## మంత్రులకు సీఎం దిశానిర్దేశం..

- మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం..
- మంత్రులు ఏడాది కాలంలో మెరుగ్గా పనిచేశారు..
- ఇక నుంచి పరిపాలనలో దూకుడు పెంచాలని సూచన..
- తప్పుడు వార్తలు నిజం చేసే దిశగా వైసీపీ కుట్రలు చేస్తోంది..

2



2

## మళ్లీ కేసీఆర్ వస్తాడు..

- కాళేశ్వరం నీరు రైతులకు అందిస్తారని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.
- కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు.

## సీఎం రేవంత్‌పై మరోసారి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్!



- ముందు భాష మార్చుకో సీఎం రేవంత్
- ఓడ దాటే వరకు ఓడ మల్లన్న దాటిన తర్వాత బోడ మల్లన్న
- అందరం కలిస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

2



## రిజర్వేషన్లు ఇవ్వకపోతే మోడీని గద్దె దించుతాం

- రాష్ట్రపతి వద్ద నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లులు
- అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ఆవేదన
- రాహుల్ గాంధీ సూచనలతో కులగణన, 42% బీసీ కోటా సాధనలో కాంగ్రెస్ పోరాటం
- బీసీ బిల్లును ఆమోదించకపోతే మోడీని గద్దె దింపుతాం : సీఎం రేవంత్

2

## సృష్టి కేసులో సంచలన విషయాలు..



- వారే డాక్టర్ నమ్రత టార్గెట్!
- ముగిసిన డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ
- సృష్టి కేసులో సంచలన విషయాలు
- పేదరికంలో ఉన్న భార్యాభర్తలే డాక్టర్ నమ్రత టార్గెట్

2



# కమిషన్లు కోర్టులు కావు..

- **665 పేజీల నివేదికను 60 పేజీలకు కుదించిన కాంగ్రెస్**
- **సంస్థల సమగ్రతపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కి లేదు :నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

కాలేశ్వరం ప్రాజెక్ట్‌పై ఘోష్ కమిషన్ నివేదికను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు బీఆర్ఎస్ నేతలు ఘాటుగా ప్రతిస్పందించారు. ఈ నివేదికను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ మంత్రి నుత్తకంటి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు తప్పుబట్టారు.

మాజీ మంత్రి ఎస్. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, “1952 నాటి కమిషన్స్ ఆఫ్ ఇన్క్వయిరీ యాక్ట్ ప్రకారం నియమించే విచారణ కమిషన్లు న్యాయస్థానాలు కావు. ఇవి వాస్తవాలను కనుగొనే ప్యానెల్స్ మాత్రమే. సిఫార్సులు చేస్తాయి కానీ కోర్టుల్లా తీర్పులు ఇవ్వలేవు,” అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఈ నివేదికను వక్రీకరిస్తూ రాజకీయ లాభం కోసం వాడుకుంటోందని ఆయన విమర్శించారు. 665 పేజీల నివేదికను 60 పేజీలకు కుదించి, తమకు అనుకూలమైన అంశాలనే లీక్ చేస్తూ బీఆర్ఎస్, ముఖ్యంగా కె. చంద్రశేఖర్ రావుపై దాడి చేస్తున్నారని ఆరోపించారు.

కమిషన్ ఎందుకు కేవలం కేసీఆర్, మాజీ మంత్రులు టి. హరీశ్ రావు, ఈటల రాజేందర్ మరియు కొంతమంది అధికారులపైనే తప్పుబాటు చూపిందని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో వివిధ దశల్లో పాల్గొన్న ఇతరులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన సందేహం వ్యక్తం చేశారు.

విధాన మండలిలో ప్రతిపక్ష నాయకుడు ఎస్. మధుసూదన చారి మాట్లాడుతూ, “సంస్థల సమగ్రత గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు. ఎమర్జెన్సీ కాలం నుంచి ఎన్నో ప్రభుత్వాలను పడగొట్టే వరకు కాంగ్రెస్ సంస్థలను వక్రీకరించిన చరిత్ర కలిగింది. ఇప్పుడు అదే ధోరణితో ఘోష్ కమిషన్ నివేదికను రాజకీయరంగంలో వాడుకుంటోంది,” అని అన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు జి. దేవి ప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నివేదికలో తమకు అనుకూలమైన విషయాలను మాత్రమే ఎంచుకుని ప్రచారం చేస్తోందని ఆరోపించారు. హరీశ్ రావు ఇటీవల చేసిన వివరణాత్మక ప్రతివాదనను ఎదుర్కొనే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని, ఉంటే తమ సొంత ప్రెజెంటేషన్‌తో సమాధానం ఇవ్వాలని సవాలు విసిరారు.

అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకం ఉందా అనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. గతంలో రేవంత్ చేసిన వ్యతిరేక పక్షపాతం వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, “బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోంది. అదే నివేదికలో పేర్లు ఉన్న తమ సొంత మంత్రులు, అధికారులు మాత్రం రక్షణ పొందుతున్నారు,” అని విమర్శించారు. ఈ పరిణామాలతో కాలేశ్వరం ప్రాజెక్ట్‌పై ఘోష్ కమిషన్ నివేదిక చుట్టూ రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి.



# సీఎం రేవంత్‌పై మరోసారి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్!

- **ముందు భాష మార్చుకో సీఎం రేవంత్**
- **ఓడ దాటే వరకు ఓడ మల్లన్న దాటిన తర్వాత బోడ మల్లన్న**
- **అందరం కలిస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సీఎం ప్రతిపక్షాలను తిట్టడం మానేసి ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా విషయంలో ఓడ దాటే వరకు ఓడ మల్లన్న.. ఓడ దాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ తన భాష మార్చుకోవాలని సూచించారు. మరో మూడున్నరేళ్లు రేవంత్ రెడ్డే సీఎం అని, ఆ తర్వాత ఎవరు అనేది అప్పుడు చూద్దామన్నారు. తనకు మంత్రి పదవి విషయంలో హైకమాండ్ ప్రామిస్ చేసిందని మరోసారి రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు.

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ--- ‘సీఎం రేవంత్ రెడ్డి తన భాష మార్చుకోవాలి. ప్రతిపక్షాలను తిట్టడం మానేసి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు చెప్పాలి. 20 మంది సీమాంధ్ర కాంట్రాక్టర్లు తెలంగాణను దోచుకుంటున్నారు. నాకు మంత్రి పదవి విషయంలో హైకమాండ్ ప్రామిస్ చేసింది. నా మంత్రి పదవి విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియదు. ఇంకా మూడున్నరేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి. ఆ తర్వాత ఎవరు అనేది అప్పుడు చూద్దాం. అందరం కలిస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది’ అని చెప్పారు.

‘సోషల్ మీడియా విషయంలో ఓడ దాటే వరకు ఓడ మల్లన్న.. ఓడ దాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు ఉంది సీఎం రేవంత్ రెడ్డి వైఖరి. నాకు మంత్రి పదవే కావాలంటే అప్పుడే కేసీఆర్ ఇచ్చేవారు. అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్‌లో బీఆర్ఎస్ ఉంది. అసెంబ్లీకి రాని కేసీఆర్.. ముందుగా తన ప్రతిపక్ష హోదా పదవికి రాజీనామా చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు’ అని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా జర్నలిస్టులపై మండిపడ్డారు. ఆ విషయంలోనే ఇప్పటికే ట్విట్టర్ వేదికగా కౌంటర్ ఇచ్చిన మునుగోడు ఎమ్మెల్యే.. తాజాగా మరోసారి టార్గెట్ చేశారు.

# మంత్రులకు సీఎం దిశానిర్దేశం..

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.. మంత్రులు ఏడాది కాలంలో మెరుగ్గా పనిచేశారు.. ఇక నుంచి పరిపాలనలో దూకుడు పెంచాలని సూచించారు.. తప్పుడు వార్తలు నిజం చేసే దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోంది..వైసీపీ నేతల కుట్రలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.. పోలీసులు, రాజకీయ నేతలు అప్రమత్తంగా ఉండాలి.. అంతర్జాతీయ సంబంధాల కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తాం. సింగపూర్ విధానాలు అధ్యయనం చేసేందుకు.. మంత్రులు దశల వారీగా సింగపూర్ వెళ్లాల్సి ఉంటుందన్నారు.. ప్రజల్లో మన కూటమి ప్రభుత్వంపై పూర్తి సానుకూలత ఉంది.. మంత్రుల పనితీరుతో ప్రజల్లో మరింత సానుకూలత పెరగాలని స్పష్టం చేశారు.. జనసేన, బీజేపీ నేతలు మాట్లాడుకుని లోపాలు సరిదిద్దుకోవాలి.. తమ శాఖలపై మంత్రులు రిపోర్టు తయారుచేసుకోవాలన్నారు.. ఇక, వచ్చే కేబినెట్ సమావేశం నుంచి ఒక్కో మంత్రితో తమశాఖ ఘనతపై మాట్లాడిస్తాం అని దిశానిర్దేశం చేశారు.

# బీసీల కోసం కాదు.. ముస్లింల కోసమే కాంగ్రెస్ ధర్నా!

- **న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**
- **ముస్లింల కోసమే కాంగ్రెస్ ధర్నా అంటున్న బండి**
- **బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**



ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప.. బీసీల కోసం కానేకాదు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని, బీసీలను ఘోరంగా మోసం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం అని బండి సంజయ్ చెప్పారు.

‘ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోంది. కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే. బీసీలకు 5 శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర ఇది. బీసీ ముసుగులో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధం. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా?. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?. రాష్ట్ర కేబినెట్‌లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా?. లోక్ సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా?. మీరా బీసీల గురించి మాకు నీతులు చెప్పేది?. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదే. 27 మంది బీసీ కేంద్ర మంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదే. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. యూపీ, బెంగాల్, బీహార్ తరహాలోనూ తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యం’ అని బండి సంజయ్ అన్నారు.

‘పక్కా ప్లాన్ ప్రకారమే తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర చేస్తోంది. ఎందుకంటే ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసి.. హిందువులను మైనారిటీలుగా చేసే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతోంది. ఈ విషయంలో మా లైన్ క్లియర్ గా ఉంది. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మత రిజర్వేషన్లకు విరుద్ధం. మొదటి నుండి ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నాం. ఇకనైనా బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం. లేనిపక్షంలో తప్పనిసరిగా ఈ బిల్లును అడ్డుకుని తీరుతాం. ఇట్లాంటి విష వృక్షాన్ని తెలంగాణలో అడ్డుకోకపోతే ఈ విష వృక్షం దేశమంతా విస్తరించే ప్రమాదముంది. తక్షణమే ముస్లిం రిజర్వేషన్లను తొలగించాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పి తీరుతాం. బీసీ సామాజిక వర్గంతో పాటు యావత్ హిందూ సమాజమంతా కాంగ్రెస్ పై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి’ అని బండి సంజయ్ మండిపడ్డారు.

‘బీసీల పట్ల కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తోందే తప్ప చిత్తశుద్ధి లేనేలేదు. ఈ దేశాన్ని 50 ఏళ్లకుపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కసారైనా బలహీనవర్గాల వ్యక్తిని ప్రధానమంత్రిని చేసిందా?. ఎమర్జెన్సీ అనంతరం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ను ఛీత్కరిస్తే తెలంగాణలోని దళిత, బడుగు, బలహీనవర్గాల ప్రజలు మెదక్ నుండి ఇందిరాగాంధీని ఎంపీగా గెలిపించి ఆమెకు రాజకీయ పునర్జన్మ ప్రసాదిస్తే--- గెలిచాక కూడా బీసీలకు ప్రధాని, ముఖ్యమంత్రి పదవులు ఇవ్వకుండా ఆ వర్గాల ప్రజలను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ దే. 1989లో దేశమంతా కాంగ్రెస్ ఘోర ఓటమి పాలైతే ఉమ్మడి ఏపీ నుండి కాంగ్రెస్ కు 39 స్థానాలను తెలుగు ప్రజలు అందించారు. అట్లాగే 2004, 2009లోనూ కాంగ్రెస్ కు అత్యధిక సంఖ్యలో ఎంపీలను అందించిన తెలుగు ప్రజలను వంచించిన చరిత్ర కాంగ్రెస్ దే’ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.




# సృష్టి కేసులో సంచలన విషయాలు..

- **వారే డాక్టర్ నమ్రత టార్గెట్!**
- **ముగిసిన డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ**
- **సృష్టి కేసులో సంచలన విషయాలు**
- **పేదరికంలో ఉన్న భార్యాభర్తలే డాక్టర్ నమ్రత టార్గెట్**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేశారు. సరోగసి పేరిట మోసాలకు పాల్పడుతున్న ఈ కేసులో 17 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిన్నటితో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ ముగిసింది. డాక్టర్ నమ్రత చెప్పిన వివరాలను పోలీసులు రికార్డు చేశారు. ఐదు రోజుల పాటు విచారించిన పోలీసులు.. ఆమె నుంచి విషయాలను రాబట్టారు. ఇక ఈరోజు A3 కల్యాణి, A6 సంతోషిల కస్టడీ విచారణ ముగియనుంది. కల్యాణి, సంతోషిలు ఏం చెబుతారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

డాక్టర్ నమ్రత పేదరికంలో మగ్గుతున్న భార్యాభర్తలకు డబ్బులిచ్చి బిడ్డల్ని కొంటున్నట్లుగా పోలీసులు గుర్తించారు. కొన్న బిడ్డలను సరోగసి ద్వారా పుట్టారంటూ.. ఫెర్టిలిటీ సెంటర్‌కు వచ్చే దంపతులకు అప్పగించేది. సృష్టి కేసులో అరెస్ట్ అయిన వారిలో ల్యాబ్ టెక్నిషియన్, డాక్టర్లు, ఏఎన్ఎమ్, ఏజెంట్స్ ఉన్నారు. విశాఖపట్నం నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి విశాఖపట్నంకు.. ఇలా దంపతులకు డాక్టర్ నమ్రత సరోగసి ఎర వేసింది. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి.. డెలివరీకి ఉన్న వారి ఆర్థిక స్థోమతలు చూసి ఎర వేసినట్లు దర్యాప్తులో తేలింది. చైల్డ్ ట్రాఫికింగ్ అంశాలపై గోపాలపురం పోలీసుల విచారణ ఇంకా కొనసాగుతోంది.

పిల్లలను అమ్మే పలు గ్యాంగులతో డాక్టర్ నమ్రతకు లింకులు ఉన్నట్లు పోలీసులు విచారణలో తేల్చారు. మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఏపీకి చెందిన పలు పిల్లలను దొంగిలించే గ్యాంగులతో నమ్రతకు సంబంధాలు ఉన్నాయి. 35 లక్షలు ఇచ్చి గ్యాంగుల నుంచి పిల్లల్ని కొనుగోలు చేసేదని తేలింది. ఐవీఎఫ్ కోసం వచ్చే దంపతులను సరోగసి వైపు మళ్లించి.. భారీగా అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడైంది. తాజాగా ఐదుగురు బాధితులను సరోగసి పేరుతో మోసం చేసి.. వారి నుంచి పెద్ద మొత్తంలో డాక్టర్ నమ్రత డబ్బు వసూలు చేశారని స్పష్టం అయింది. సరోగసి పేరుతో బాధితుల నుంచి ఇటీవల 44 లక్షలు, 18 లక్షలు, 25 లక్షలు, 50 లక్షలు వసూల్ చేసినట్లు తెలుస్తోంది.

# రిజర్వేషన్లు ఇవ్వకపోతే మోడీని గద్దె దించుతాం

- **రాష్ట్రపతి వద్ద నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లులు**
- **అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ఆవేదన**
- **రాహుల్ గాంధీ సూచనలతో కులగణన, 42% బీసీ కోటా సాధనలో కాంగ్రెస్ పోరాటం**
- **బీసీ బిల్లును ఆమోదించకపోతే మోడీని గద్దె దింపుతాం : సీఎం రేవంత్**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి కేంద్రంపై తీవ్రంగా మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, “బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోడీని గద్దె దించుతాం” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలని కోరుతూ, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదించాలని రేవంత్ డిమాండ్ చేశారు. “బీసీ కోటా బిల్లులు కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. నాలుగు నెలలుగా రాష్ట్రపతి దగ్గర కూడా ఈ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. అపాయింట్ మెంట్ ఇవ్వమని కోరినా, రాష్ట్రపతి ఇప్పటివరకు సమయం కేటాయించలేదు,” అని ఆయన విమర్శించారు.

తెలంగాణలో కులగణన చేపట్టడం రాహుల్ గాంధీ సూచన మేరకే జరిగిందని రేవంత్ తెలిపారు. “రాహుల్ గాంధీ ఆశయం ప్రకారం 42 శాతం బీసీ కోటా బిల్లు తెచ్చాం. ఈ కోటా సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం,” అని స్పష్టం చేశారు. కేంద్రం బిల్లులను ఆమోదించాలని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 6న జంతర్ మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నాయకులు, పార్టీలోని బీసీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది.



# కేసీఆర్ చెప్పినట్టుగానే జాగృతి ముందుకెళ్లింది: కవిత

- **బీసీల కోసం జాగృతి తరపున అనేక పోరాటాలు నిర్వహించబోతున్నామన్న కవిత**
- **బీసీలను కాంగ్రెస్, బీజేపీ మోసం చేస్తున్నాయని మండిపాటు**
- **అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

బీసీల కోసం జాగృతి తరపున అనేక పోరాటాలు నిర్వహించబోతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, వనరులు, సాంస్కృతిక వైరుధ్య పరిరక్షణ కోసం ఏర్పాటైనదే జాగృతి అని చెప్పారు. తెలంగాణ సమయంలో కేసీఆర్ చెప్పినట్టుగా జాగృతి ముందుకెళ్లిందని తెలిపారు. జయశంకర్ సార్ ఆలోచనలను తు.చ. తప్పకుండా పాటించామని చెప్పారు. జూబ్లీహిల్స్ లోని కార్యాలయంలో ఈరోజు జాగృతి ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

బీసీలను కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ధర్నాపై విమర్శలు గుప్పించారు. ఈ ధర్నా వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. రాష్ట్రపతి అపాయింట్ మెంట్ తీసుకుని అఖిలపక్షాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అన్ని పార్టీల నేతలకు ప్రభుత్వం లేఖలు రాయాలని చెప్పారు.

ఈ నెల 15లోపు జాగృతి నూతన కమిటీల ఏర్పాటు ఉంటుందని కవిత తెలిపారు. జాగృతిలోకి వచ్చేందుకు ఎంతో మంది రెడీగా ఉన్నారని... తమకు అన్ని వర్గాల మద్దతు ఉందని చెప్పారు.

# మళ్లీ కేసీఆర్ వస్తాడు..

- **కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు.**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

మళ్లీ కేసీఆర్ వస్తాడు.. కాళేశ్వరం నీరు రైతులకు అందిస్తారని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు.

అది కాళేశ్వరం కమీషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శించారు. అసలు కమీషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణాకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం నీళ్ళ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చుకునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

# మహిళా ఎమ్మెల్యే అవమానం సిగ్గుచేటు..

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై ప్రభుత్వం చూపిన వైఖరి అవమానకరమని, సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, గృహశాఖ బాధ్యతలు కూడా చేపట్టిన వ్యక్తిగా, నిస్సందేహ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. “మహిళా ఎమ్మెల్యేను బహిరంగంగా అవమానించడానికి, వేధించడానికి ఒక మంత్రి సమక్షంలోనే అనుమతించడం ఏమిటి? అంతేకాదు, పోలీసుల సహకారంతో ఇది జరగడం మరింత దిగజారుడు చర్య,” అని హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు.

సబితా ఇంద్రారెడ్డిని అవమానించిన పోలీసు సిబ్బందిపై తక్షణ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు రేషన్ కార్డులు జారీ చేయడంలో విఫలమైందన్న ప్రభుత్వ వైఫల్యాన్ని వెలుగులోకి తెచ్చినందుకే సబితా ఇంద్రారెడ్డి లక్ష్యంగా మారారని హరీశ్ రావు ఆరోపించారు. “ఈ రకమైన గూండా దాడులు బీఆర్ఎస్‌ను భయపెట్టలేవు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే వైఫల్యాలను మేము నిరంతరం బయటపెడుతూనే ఉంటాం,” అని ఆయన స్పష్టం చేశారు.



## శ్రీ రేణుకా మాత అమ్మవారిని దర్శించుకున్న జిల్లా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ వాసవి

**దుబ్బాక సిద్దిపేట**
**పవర్ న్యూస్ ఆగస్టు 6 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ వాసవి, దుబ్బాక అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా పెద్దగుండవెల్లి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందని, చాలా మహిమలు ఉన్న అమ్మవారిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు, అదేవిధంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి, అమ్మవారి ఫోటోలు బహుమానంగా కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ అధ్యక్షులు ఏల్పుల మహేష్, క్యాషియర్ కొండ్ర యాదగిరి, అంగన్వాడి టీచర్లు ఏల్పుల కవిత, రాళ్ల బండి కవిత పాల్గొన్నారు.



## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 5 ప్రతినిధి**

* అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్నిచెక్కులుఅందజేశారు.

* నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు పంపిణీ చేశారు

ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి చైర్మన్ వెంకటయ్య తో పాటు తాజా మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసి లు,జడ్పీటీసీ లు, మున్సిపల్ చైర్మన్ మరియు దుబ్బాక మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్. కౌన్సిలర్ల,ప్రజా ప్రతినిధులు,నాయకులు, ఆస స్వామి.తదితరులు పాల్గొన్నారు



## దుబ్బాక ప్రజాహితయోధుడికి గౌరవనివాళి కత్తి కార్తిక గౌడ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 6**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన, దుబ్బాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ స్వర్గీయ సోలిపేట రామలింగా రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి గౌరవనివాళులు అర్పించారు.

చిట్టాపూర్ గ్రామంలో అలాగే దుబ్బాక డబుల్ బెడ్ రూమ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి . రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య .రామలింగన్న సతీమణి సోలిపేట సుజాత వారి కుమారుడు సోలిపేట సతీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క అయనకి నివాళులు అర్పించడం జరిగింది.

తెలంగాణ ఉద్యమం కోసం ఆయన చేసిన త్యాగాలు,ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ, అపారమైన సేవా దృక్పథం తరతరాలకూ ఆదర్శంగా నిలుస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు బి.ఆర్.ఎస్. మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్. ఆసస్వామి. నాయకులు, కార్యకర్తలు, రామలింగన్న అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక ప్రాజెక్ట్ రామక్క పేట సెక్టార్ రాజక్కపేట 1 సెంటర్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 6 ప్రతి-నిధి**

ఈరోజు తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఈరోజు 6 నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన చేయడం జరిగింది.మరియు తల్లిపాల ప్రాముఖ్యత ను గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.2 సంవత్సరాల లోపు పిల్లల ,బరువు తక్కువ ఉన్న పిల్లల గృహసందర్శనలు చేసి వారికి అవగాహన కల్పించనైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వరూప, ప్రైమరీ స్కూల్ hm గారు,సెక్రటరీ రవికుమార్, anm,శైలజ,అంగన్వాడి టీచర్లు సత్యవతి,రేణుక,ఆశాలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సోలిపేటలింగన్న ఆశయాలను కొనసాగిద్దాం



**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 6 ప్రతినిధి**

నివాళులు అర్పించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

అక్బర్ పేట భూంపల్లి : దుబ్బాక నియోజకవర్గం గొప్ప నాయకున్ని కోల్పోయిందని, ప్రజలతో మమేకమైన ఉద్యమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సేవలు చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగా రెడ్డి . 5వ వర్ధంతి సందర్భంగా చిట్టాపూర్ లో, దుబ్బాక డబుల్ బెడ్రూమ్ కాలనీలో ఆయన విగ్రహాలకు వారి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన రామలింగారెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో దుబ్బాకను ఉద్యమాలఖిల్లా గా ఆయన నాయకత్వం లో మారిందన్నారు.. ఎమ్మెల్యేగా దుబ్బాక నియోజక వర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేశాడని గుర్తు చేశారు..అతనితో 25 ఏళ్లుగా తన కున్న ఆత్మీయ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.. అనారోగ్యంతో ఆయన మన నుంచి దూరమై ఐదు ఏళ్ళు గడిచినా మన వెంటే ఉన్నట్టు అనిపిస్తుందని ఆయన తెలిపారు ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన బాటలో పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుదామని ఆయన పిలుపునిచ్చారు..

పేదోలంటే లింగన్నకు ప్రాణం

బుద్ధి తెలిసినప్పటి నుండి చివరి శ్వాస వరకు తన భర్త రామలింగారెడ్డి కి పేదల కోసమే బ్రతికాడని సోలిపేట సుజాతమ్మ పేర్కొన్నారు. పేద ప్రజలు పోలీస్ నిర్బంధం నుండి కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. పేదల కోసం పనిచేసిన లింగన్న ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళిలు అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ పేదల కోసం పనిచేసే రామలింగారెడ్డి ఆదర్శ రాజకీయాలకు స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు.

వర్ధంతి కార్యక్రమంలో రామలింగా రెడ్డి కుమారుడు సోలిపేట సతీష్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో పాటు దుబ్బాక నియోజకవర్గం లోని లింగన్న అభిమానులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు



## రైతులకు నష్టాన్ని చేకూర్చొద్దు

**కొమురవెల్లి, ఆగస్టు 6 (సిద్దిపేట పవర్)**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గౌరాయపల్లి లో వరి పొలాన్ని పరిశీలించిన సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తి రెడ్డి సీపీఎం బృందం..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లో నకిలీ మందుబస్తాలు ఇవ్వడం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నకిలీ మందు బస్తాలు పంపిని చేసిన ఫర్టిలైజర్ షాప్ ని డీలర్ ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని , ప్రభుత్వం ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ,అగ్రికల్చర్ ఆఫీసర్ సరిఅయిన తనిఖీలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం కొమురవెల్లి మండల కార్యదర్శి తడూరి రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్ నాయకులు ఎల్లయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు



## ప్రొఫెసర్ జయశంకర్ ఘనంగా జయంతి వేడుకలు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 6 ప్రతినిధి**

హైదరాబాద్ రవీంద్ర భారతిలోని సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు*

తెలంగాణ సిద్ధాంతకర్త ఈ రాష్ట్రానికి దశా దిశా నిర్దేశించిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల్లో ఈరోజు హైదరాబాదులోని రవీంద్ర భారతి సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని ఆ మహనీయునికి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ దుబ్బాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ కాల్వ నరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల దేవేందర్ లు పాల్గొన్నారు

## ఆచార్య జయశంకర్ సార్ సేవలు మరువలేనివి..

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**
**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 6 ప్రతినిధి**

తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా గుర్తింపు పొందిన మహనీయుడు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష ను సుసాధ్యం చేయడానికి మూడు తరాల ఉద్యమంలో పాల్గొన్న ఘనత ఒక్క ఆచార్య జయశంకర్ సార్ కే దక్కుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

దుబ్బాక లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను మననం చేసుకున్నారు.. టిఆర్ఎస్ పార్టీకి సిద్ధాంత కర్తగా ఉండి కేసీఆర్ అండదండలు అందించాడన్నారు.

తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన మహనీయులు తెలంగాణ సాకారం కాకముందే తనువు చలించడం బాధాకరమన్నారు. తెలంగాణ చరిత్రలో సార్ పేరు చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు

ఈసందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో నియోజకవర్గం లోని పెద్ద చీకోడు తాజా మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్. బి ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు..



## ఘనంగా జయశంకర్ సార్ జయంతి

**చేర్యాల, ఆగస్టు 6 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలంలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సిద్ధాంతకర్త స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 71 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య మాట్లాడుతూ జయశంకర్ సార్ తన

జీవితమంతా తెలంగాణ కోసమే పరితపించారని, ఆయనకు యావత్ తెలంగాణ రుణపడి ఉంటుందని అన్నారు. జయశంకర్ సార్ తెలంగాణ ఆవిర్భావాన్ని కనులారా చూసుంటే ఎంతో సంతోషపడేవారని, అంతేకాకుండా తన కల నెరవేరిందని మహా ఆనందపడే వారని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల బోధనా బోధనేతర సిబ్బంది ఎస్ కృష్ణమూర్తి ఎస్ నిరూపమా అందే విజయ్ కుమార్ టి మనోజ్ కుమార్ జి ప్రకాశ్ రెడ్డి కే మాధవి కే స్వర్ణకుమార్ పి రాజేశ్వరి ఎస్ కనకలింగం జి శ్రీధర్ ఎండి ఉమర్ ఎస్ స్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ తెలంగాణకు జీవితాన్ని అంకితం చేశారు

**సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 6.**

జయశంకర్ సార్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ తన జీవితాన్ని అంకితం చేశారని ఆంకర్ మధు అన్నారు. బుధవారం సార్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. స్వరాష్ట్ర కలల జెండాను, భవిష్యత్ ఎజెండాను ఆయన వదిలిపెట్టలేదన్నారు. తెలంగాణే శ్వాసగా.. ధ్యాసగా.. లక్ష్యంగా బతికి, కోట్లాది మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు. ఆయన ఓ గొప్ప పోరాట యోధుడని పేర్కొన్నారు.

గద్దర్ సేవలను స్మరించుకున్నారు.పిడిత ప్రజల విముక్తి కోసం గద్దరన్న జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. అదే విధంగా గద్దర్ పాటలతో ఈ తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచి తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చేదాంట్లో తన పాత్ర వెలకట్టలేనిదని గుర్తు చేసుకున్నారు. రాజనర్సు, శ్రీహరి యాదవ్, లక్ష్మణ్ , వడ్లకొండ సాయికుమార్, రాములు సార్ ప్రజాసంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఉంటేనే కరువా?

**బి.ఆర్.ఎస్.యువజన నాయకులు ఎర్రోళ్ల యాదగిరి**
**చేర్యాల, ఆగస్టు 6 (సిద్దిపేట పవర్)**

చెరియల్ మండలం గుర్జకుంట గ్రామానికి చెందిన నంగి చెంద్రయ్య s/o భూమయ్య గల వరి చేనులో తనకి ఉన్న రెండు ఎకరాలను వరి చేను నీళ్ళు లేఖ ఎండి పోవడం చూసి పొలంలోనే కూర్చుండిపోయాడు..అపుడే అటుగా వెళ్తున్న యాదగిరి చంద్రయ్య దగ్గరికి వెళ్ళి అడుగగా నీళ్ళు లేక రెండు ఎకరాలలో వేసిన నా వరి పంట ఎండిపోయింది అని విలపించాడు..దీనిపై స్పందించిన యాదగిరి మాట్లాడుతూ ఎన్నడూ లేని తెలంగాణ ప్రాంతం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎడారిగా మారుతుంది అని తెలిపారు.. కాంగ్రెస్ ప్రభుత్వం లో వర్షాలు లేక, పంటలకు సరిపడ నీరు అందక రైతన్నలు అష్ట కష్టాలు పడుతున్నారు అని తెలిపారు..ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని యాదగిరి డిమాండ్ చేశారు..



# విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత



**సిద్దిపేట పవర్**

గజ్వేల్ నియోజకవర్గం : గజ్వేల్ మండలం ప్రాథమికోన్నత పాఠశాల క్యాసారం నందు పబ్బ వెంకటేశం ఉపాధ్యాయులు తమ అమ్మగారు ఐనా పబ్బ రాజమ్మ ,మునిగడప జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు అందరికీ భోజనం చేయడానికి ప్లేట్లు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రావు ఉపాధ్యాయులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో గుర్తించి, ట్రీట్మెంట్ తీసుకుంటే వాస్క్యులర్ సమస్య నివారించవచ్చు..

**సికింద్రాబాద్, ఆగస్ట్ 06 ( సిద్దిపేట పవర్ ) :**

త్వరితంగా గుర్తించి, సకాలంలో సరైన వైద్య చికిత్సలు తీసుకుంటే, వాస్క్యులర్ తో బాధపడుతున్న వారిలో 80శాతం వరకు అంప్యూటేషన్ (చేతులు, కాళ్ళు తీసివేయడం) లను నివారించవచ్చునని వైద్య నిపుణులు పేర్కొన్నారు .నేషనల్ వాస్క్యులర్ డే సందర్భంగా బేగంపేట కిమ్స్‌సన్‌షైన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధవారం వాక్‌థాన్, అవగాహన సమావేశం నిర్వహించారు. వాక్ ఎ మైల్ టు లివ్ విత్ ఎ స్మైల్ అనే పేరుతో పీపుల్ ప్లాజా నుంచి వాక్ ప్రారంభమైంది. ఆసుపత్రి వైద్యులతో కలిసి ప్రముఖ సినీ నటుడు రాజీవ్ కనకాల జెండా ఊపి వాక్ థాన్ ను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో యువతీ, యువకులు, వైద్య విద్యార్థులు, పలువురు వైద్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతదేశంలో వాస్క్యులర్ వ్యాధులు భయంకర పరిస్థితిలో ఉన్నాయని వైద్యులు వెల్లడించారు. ప్రతి సంవత్సరం భారతదేశంలో సుమారు 25,000 మంది వాస్క్యులర్ సమస్యల వల్ల చేతులు లేదా కాళ్లను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మధుమేహం ఉన్న రోగులలో ఇది అధికంగా కనిపిస్తుందని అన్నారు. చెయ్యి కాపాడండి-జీవితం కాపాడండి-అంప్యూటేషన్‌లకు చెబుదాం వద్దని... అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడం లక్ష్యంగా కృషి చేస్తున్న కిమ్స్‌సన్‌షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గురువ రెడ్డికి, కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ బి. భాస్కర్ రావుకు సినీ నటుడు రాజీవ్ కనకాల కృతజ్ఞతలు తెలిపారు.



# బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పోరాటం సాదుల పవన్ కుమార్

**నంగునూరు, ఆగస్టు 06 (సిద్దిపేట పవర్)**

బీసీ వర్గాల సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తున్నదని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న "చలో ఢిల్లీ – బీసీ హక్కుల పోరాటం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పవన్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో బీసీ గణన చేపట్టిన తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బీసీలకు ప్రాముఖ్యత, గుర్తింపు, సాధికారత కల్పించాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తోందని పేర్కొన్నారు.

అయితే ఇది కేవలం తెలంగాణ స్థాయిలో మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా చర్చకు తీసుకురావాల్సిన అంశమని చెప్పారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులు, బడుగు వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వివరించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇప్పటికీ బీసీ వర్గాలు అన్ని రంగాలలో అనేక అన్యాయాలు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు సాదుల సాయి ప్రతాప్, అసెంబ్లీ ఇంచార్జ్ రాకేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ, కర్రె మధు, నాయకం సాయి కుమార్ పాల్గొన్నారు.



# ఆవేశపడకండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**ఇందిరమ్మ ఇండ్లు దశలవారీగా మంజూరు అవుతాయి - డిపిఓ దేవకీ దేవి**

**నంగునూరు, ఆగస్టు 06 ( సిద్దిపేట పవర్ )**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని, క్షణికావేశంలో ఎవరూ తప్పుడు నిర్ణయాలు తీసుకోరాదని మండల ప్రత్యేక అధికారి డిపిఓ దేవకీదేవి సూచించారు. నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మప్ప, ఎమ్మార్వో సరితతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలానికి ఇప్పటివరకు 694 లాగిన్ ల లో 512 మందికి ఇళ్లు మంజూరు కాగా 182 వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. పార్టీలకతీతంగా ఇళ్లు మంజూరు అవుతున్నాయని, లబ్ధిదారులు తొందరపడకుండా వేచి ఉండాలని కోరారు. ప్రస్తుతానికి 292 మందికి ముగ్గు పోయాగా 19 మంది బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేశారని తెలిపారు. తొలి విడత లక్ష రూపాయలు మంజూరు కాగా ఇళ్ల నిర్మాణం కోసం 8 ట్రాక్టర్ల ఉచిత ఇసుక తహసీల్దార్ ద్వారా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ వివేక్ కూడా పాల్గొన్నారు.

# నర్సారెడ్డి చెంచాగిరి రాజకీయాలు మానుకోవాలి





**తుముకుంట నర్సారెడ్డి నీ అరెస్ట్ చేయాలని గజ్వేల్ ఏసిపి కి వినతి పత్రం ఇచ్చిన దళిత సంఘాల నాయకులు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

కొమ్మ విజయ్ పైన కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి నీ వెంటనే అరెస్టు చేయాలని ఈరోజు దళిత సంఘాల సంఘాల ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఏసిపి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు చెంచాలను ఉపయోగించి ర్యాలీ చేస్తూ దళిత సంఘాల పైన దళితులపైన దుష్ప్రచారం చేపిస్తున్న నర్సారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీలో దళిత నేతలని రాజకీయంగా ఎదుర్కోలేక దాడులకు దిగడం ఏంటని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు ఒకవేళ కొమ్ము విజయ్ తప్పు ఏదైనా తప్పు చేసి ఉంటే పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి కానీ గుండాగిరి చేస్తూ దాడులు చేస్తూ బెదిరించే రాజకీయాలు ఏంటని నర్సారెడ్డిని ప్రశ్నించారు నియోజకవర్గంలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో నర్సారెడ్డి కార్యకర్తలను లీడర్లను అనేక బూతులు తిట్టి కొట్టడం కూడా జరిగిందన్నారు జగదేవపూర్ కార్యక్రమంలో కూడా ఒక కార్యకర్త పైన చేయి చేసుకోవడం వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిందన్నారు దీన్నిబట్టి చూస్తే నియోజకవర్గంలో గుండాలను పెంపొందిస్తూ గుండా గిరి చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ఎస్సీ సెల్ అని చెప్పుకొని ఈరోజు ర్యాలీ తీసిన నాయకులంతా కాంగ్రెస్ ఎస్సీ సెల్ లో వాళ్ళ పోస్టులు ఏంటో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు ఎక్కడో కొంతమందిని తీసుకొని వచ్చి దళితులపై దాడిని ప్రశ్నించాల్సింది పోయి రెడ్డికి వత్తాసు పలుకుతున్న దళిత నాయకులు దళిత ద్రోహులని విమర్శించారు దళితులపై దాడులు చేస్తున్న వారిని ప్రశ్నించకుండా దళితులకు వ్యతిరేకంగా ర్యాలీ తీయడం అంటే మీరు ఎవరు పెయిడ్ ఆర్టిస్టులు అర్థమవుతుందని అన్నారు పూటకో పార్టీ మారి మాట్లాడే నాయకులను నరసారెడ్డికీ చెంచాగిరి చేసే నాయకులు మా గురించి మాట్లాడటం ఏంటని అన్నారు నర్సారెడ్డిని అరెస్టు చేసేంతవరకు ఉద్యమించాలని తెలిపారు గతంలో నర్సారెడ్డికి వ్యతిరేకంగా ప్రెస్ మీట్ పెట్టి తిట్టిన నాయకులు ఈరోజు నర్సిరెడ్డి పక్షాన నిలబడి దళిత సంఘాల నాయకులు తిట్టడం విడ్డూరంగా ఉందన్నారు అంబేద్కర్ చౌరస్తాకు బహిరంగ చర్చకు రావాలని అన్న నాయకులకు సవాల్ విసురుతున్నాం ఏ టైం ఎప్పుడు రమ్మంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. మీకు అన్యాయం జరిగినప్పుడు ఇదే దళిత సంఘం నాయకులు నిలబడి నీకు న్యాయం చేసిన సంగతి మర్చిపోయినవా మీ బుడిబుక్కల వేషాలను మానుకొని దళితుల పైన దాడి చేసిన నర్సారెడ్డి వ్యతిరేకంగా పోరాడాలి అని అన్నారు నర్సారెడ్డిని అరెస్టు చేసేంతవరకు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఉబ్బన్ ఆంజనేయులు సీనియర్ నాయకులు మైసరాములు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొన్నాల కుమార్ మాజీ జిల్లా అధ్యక్షులు ముండ్రాటి కృష్ణ జగదేవపూర్ మండలం అధ్యక్షులు పోసానిపల్లి రాజు కుకునూరు పల్లి మండల అధ్యక్షులు చిన్నరాజు గారి కిషన్ ములుగు మండల అధ్యక్షులు ఆదాసు మహేష్ మర్కుక్ మండల అధ్యక్షులు మొండి రమేష్ ఎమ్మార్పీఎస్ జర్నలిస్టు సంఘా నాయకులు ఎన్నెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

**కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ నాయకుల మండిపాటు**

**నంగునూరు ఆగస్టు06 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నంగునూరు మండలంలో మొత్తం 12,230 మంది రైతులు రుణాలు తీసుకోగా కేవలం 5,663 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని అందులో రెండు లక్షల లోపు రుణం తీసుకున్న రైతులు ఇంకా 2,946 రైతులకు రుణమాఫీ కాలేదని, రెండు లక్షల పైన రుణం తీసుకున్న రైతులు 3623 మంది కి రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. మండలంలో 46 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ పూర్తి చేసి మిగతా 54 శాతం మందిని ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొమరవెల్లి మల్లన్న పై ఓటు వేసి మరి రెండు లక్షల లోపు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు నేరుగా అందించేదని గుర్తు చేశారు.

# ఆచార్యుడిని యాది మరిచిన గాంధీ ఆసుపత్రి

**సికింద్రాబాద్, ఆగస్ట్ 06 ( సిద్దిపేట పవర్ ) :**




తెలంగాణ రెండోదశ ఉద్యమానికి ఊపిరిలూదిన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని గాంధీ ఆసుపత్రి పాలనయంత్రాంగం వైద్యాధికారులు మరిచారు. ఆసుపత్రి మెయిన్ బిల్డింగ్ కు వెళ్ళే గేట్ వద్దే ఉన్న జయశంకర్ విగ్రహం వద్ద ఎలాంటి కార్యక్రమం చేపట్టలేదు. విగ్రహం ముందు నుంచే ఆఫీసులకు వెళ్ళే అధికారులు కనీసం ఆయన విగ్రహానికి పూలమాలలు కూడ వేయకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సర్ జయంతిని తెలంగాణ అంతా ఓ పండుగలా జరుపుకుంటే గాంధీలో కనీసం ఆసుపత్రి పాలన యంత్రాంగం, టీజీజీడీఏ సంఘ ప్రతినిధులు పట్టించుకోపవడం ఏమిటని వారు అన్నారు. ఇక ఆచార్య జయశంకర్ సార్ విగ్రహం శిలా ఫలకం బీటలు వారగా, విగ్రహం చుట్టు ఉన్న గ్రానైట్ రాళ్ళు ఊడి, కిందికి జారాయి. అటు విగ్రహంపై నిర్లక్ష్యం చూపుతున్న అధికారులు,కనీసం జయంతి రోజున ఆయన విగ్రహానికి పూలమాలలు వేయకపోవడం.... తెలంగాణ తెచ్చిన సార్ ను మరిచిపోవడం తగదని అంటున్నారు.

# కంటోన్మెంట్ లో ఎమ్మెల్యే శ్రీగణేష్ జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్, ఆగస్ట్ 06 ( సిద్దిపేట పవర్):**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ జన్మదినం సందర్భంగా బుధవారం నియోజకవర్గంలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ ఢిల్లీలో టిపిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాలో పాల్గొంటున్నందున నియోజకవర్గంలో అభిమానులకు, కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక పండుగగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పలు చోట్ల ఎమ్మెల్యే తనయుడు,శ్రీగణేష్ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ పాల్గొన్నారు.నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలలో, చర్చిలలో , మజీద్ లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేరిట పూజలు, ప్రార్థనలు నిర్వహించి వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గంలో పలు చోట్ల అన్నదానాలు, హాస్పిటల్స్ లో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ తనయుడు , శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఎమ్మెల్యే పట్ల ఇంత ప్రేమానురాగాలు చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఆసుపత్రికి వెళ్ళి బ్లడ్ డోనేషన్ చేశారు. ప్రజాసేవలో ఎమ్మెల్యే శ్రీగణేశ్ తరిస్తూ, భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.

# పడకేసిన వైద్యం పట్టించుకోని ప్రభుత్వం

**వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలి.**

**సమీక్షా సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 6 ప్రతినిధి**

మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలని అధికారం లోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్య వ్యవస్థ అస్తవ్యస్థం గా మారిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు దుబ్బాక నియోజకవర్గంలోని ప్రభుత్వ దవాఖానలకు వైద్య అధికారులు, సిబ్బంది తో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో రాష్ట ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు..

అలాగే దుబ్బాక లోని 100 పడకల ఆసుపత్రి లో కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు..

ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.

హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో వైద్య, ఆరోగ్య శాఖ పరుగులు పెట్టిందని, నేడు అధ్వాన్నంగా మారిందన్నారు.

మన బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఉంటె మనకు ఎలాంటి నిధుల కొరత వచ్చి ఉండేది కాదన్నారు హరీష్ రావు

ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నపుడు 100 పడకల హాస్పిటల్ అలాగే అనేక PHCలను ఏర్పాటు చేసుకున్నామన్నారు.. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మన ఉమ్మడి జిల్లా వారే అయినా సిద్ధిపేట జిల్లా ఆరోగ్య శాఖ మీద నిర్వహణ పై కనీసం ఒక్క రివ్యూ మీటింగ్ కూడా ఇప్పటి వరకు పెట్టలేదన్నారు.

హెల్త్ సెంటర్లకు ప్రభుత్వం మెయింటేనెన్స్ ఇవ్వకపోవడంతో నిర్వహణ భారంగా మారుతుందని, వెంటనే PHCలకు, హెల్త్ సెంటర్లకు మెయింటేనెన్స్ కోసం నిధులను విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దుబ్బాక నియోజకవర్గంలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం మీ వంతుగా మీరు కృషి చెయ్యండి. నేను మీకు సహకరిస్తానన్నారు. వేరే నియోజకవర్గ ప్రజలు మన దుబ్బాక హాస్పిటల్ కు వచ్చే విధంగా ప్రభుత్వ దవాఖానను తీర్చి దిద్దాలని ఆయన సూచించారు.



# దుబ్బాక లో శ్రీ వెంకటేశ్వర సామి నీ దర్శించుకున్న కత్తి కార్తీక గౌడు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 6 ప్రతినిధి**

మున్సిపాలిటీ పరిధిలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆనవైతిగా వస్తున్న కళ్యాణ మహోత్సవ సమయానికి పద్మశాలి ఆడ బిడ్డ యినటువంటి పద్మావతి అమ్మవారి కి శ్రీనివాసుడికి జరిగే కళ్యాణ మహోత్సవంలో పట్టు వస్త్రాలు, పుస్తే మెట్టలు,పూలు,పండ్లు ఓడి బియ్యం మొదలైనవి సాంప్రదాయ బద్దంగా పద్మశాలి సమాజం తరపున భక్తుల భజనలు,సన్నాయి వాయిద్యాలు మరియు కోలాటములతో చిన్నపిల్లల నిత్యాలతో దేవాలయానికి తీసుకువెళ్లే కార్యక్రమంలో పాల్గొన్న *బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అలాగే ఇటువంటి సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తున్న చిన్నారులందరికి వారి ప్రదర్శనకు మెచ్చి బహుమతులు అందజేయడం జరిగింది.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య ప్రయత్నం

**నంగునూరు, ఆగస్టు06 (సిద్దిపేట పవర్)**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో వర్దోలు శ్రీకాంత్ అనే యువకుడు తనకు ఇందిరమ్మ ఇల్లు పేరు మొదటి లిస్ట్ లో వచ్చింది కానీ మళ్ళీ తన పేరు లిస్టులో లేకుండా చేశారన్నారు. ఇద్దరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకొని, తాగడం జరిగింది. అసలైన లబ్ధిదారులకు కాకుండా అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో సరిత వచ్చి వారికి నచ్చచెప్పి 108 ద్వారా సిద్ధిపేట ఆసుపత్రికి తరలించారు.

